నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 31 మే 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# ఎగ్జిట్ సర్వేలు ఏమి చెప్పబోతున్నాయి?

- సర్వత్రా నెలకొన్న ఉత్కంఠ..
- ఎగ్జిట్ పోల్స్ ఖచ్చితత్వం ఎంత?
- జూన్ 1 సాయంత్రం విడుదల కానున్న ఎగ్జిట్ పోల్స్
- పార్టీ అధినేతలకు ముందే తెలుసా

ప్రీ పోల్ సర్వేలు ఒక ఎత్తు అయితే పోస్ట్ పోల్ సర్వేలు మరో ఎత్తు. సర్వేలు అంటే సర్వేశ్వరుడు చేసినవి కావు. ఎవరికి వారుగా తమ ప్రతిభా పాటవాలు చూపించి సర్వేలు చేసిన వారే. ఇందులో పెయిడ్ సర్వేలు ఉన్నాయని కూడా విమర్శలు ఉన్నాయి. ప్రీ పోల్ సర్వేలు ఒక ఎత్తు అయితే పోస్ట్ పోల్ సర్వేలు మరో ఎత్తు. సోషల్ మీడియా అంతా ఈ తరహా సర్వేలతో నింపేశారు ఇపుడు అసలైన ఘట్టం ఆరంభం అయింది. అందరూ ఆతృతగా ఎదురు చూసే కీలక సమయం దగ్గరకు వచ్చింది. అదే ఎగ్జిట్ పోల్ సర్వేల రిలీజ్. జూన్ 1న ఆఖరి విడత లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సాయంత్రం ఆరు గంటలతో పూర్తి అవుతాయి. ఆ మరుక్షణం ప్రముఖ మీడియా చానళ్ళలో వరసబెట్టి ఎగ్జిట్ పోల్ సర్వేలు వచ్చేస్తాయి. దేశంలో ఎవరు గెలుస్తారు అన్నది ఒక ఆసక్తి అయితే ఏపీలో ఎవరిది అధికారం అన్నది మరో ఇంట్రెస్టింగ్ ఫ్యాక్టర్. ఎక్కువ మందికి ఏపీ మీదనే దృష్టి ఉంది. జగనా చంద్రబాబా ఎవరిది విజయం జనాల మూడ్ ఏ వైపు ఉంది అన్నది ఎగ్జిట్ పోల్స్ కొంతలో కొంత అయినా విషయం చెబుతాయని అంతా ఎదురుచూస్తున్నారు. జాతీయ స్థాయి నుంచి ప్రాంతీయ స్థాయి వరకూ ప్రముఖ సర్వే సంస్థలు అన్నీ ఎగ్జిట్ పోల్స్ ని చేసి రిపోర్టులను చాలా రోజులుగా దగ్గర ఉంచుకున్నాయి. ఇందులో నుంచి కీలక సమాచారాన్ని వైసీపీ టీడీపీ అధినేతలకు

మిగతా 3వ పేజీలో



ఎగ్జిట్ పోల్స్ జూన్ 1 సాయంత్రం విడుదల కాబోతున్నాయి. ఫ్రీ ఫోల్ సర్వేలు ఒక ఎత్తు అయితే పోస్ట్ పోల్ సర్వేలు మరి ఎత్తుగా నిలిచాయి. ఇప్పటి వరకు ఎగ్జిట్ పోల్ ఫలితాలు బయటకు రాకపోయినా. వివరాలు మాత్రం ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు వద్ద ఉన్నాయని విషయం తెలియంది కాదు. ఈ వివరాలను సూచనప్రాయంగా బయటకు వదులుతున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అనేవి పైనుంచి దిగివచ్చి సర్వేశ్వరుడు చేసిన సర్వేలు కాదు. కొన్ని ప్రాంతాల్లో గతంలో జరిగిన ఎన్నికల ఫలితాలను ఎగ్జిట్ పోల్ సర్వేలు అంచనా వేయటంలో కచ్చితంగా ఉన్నా కొన్ని ఎగ్జిట్ ఫలితాలు తడబాటుకు గురయ్యాయి. ఈసారి జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో వచ్చే ఎగ్జిట్ పోల్స్ జూన్ 1 న ఏం చెబుతాయో చూద్దాం..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



వైకాపా నేతలు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డానికి ముహూర్తం ఫిక్స్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇంతవరకు ఎన్నికల ఫలితాలు రాలేదు. జూన్ 4న కౌంటింగ్ జరగబోతోంది. ఇదిలా ఉండగా మెజార్టీ సీట్లు మాకే వస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం అని వైకాపా నేతలు ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటినుంచి ప్రకటనలు చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. గెలుపు పై ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరి ధీమాలో వారు ఉన్నారు. 2019 కన్నా ఎక్కువ సీట్లు ఈసారి వస్తాయని వైకాపా ధీమాగా ఉంది. అధికార పార్టీ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెదేపా నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఏ పార్టీ నేతలు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసుకున్నా జూన్ 4 తర్వాతే అనే విషయం గ్రహించాలి..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# ఎంత ధీమా..?

**ప్రభుత్వం ఏర్పాటుపై జగన్ సంచలన వ్యాఖ్యలు**
**ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్**
**జూన్ 4న వచ్చే ఫలితాలపై అందరి దృష్టి**

ప్రభుత్వ ఏర్పాటుపై జగన్ సంచలన వ్యాఖ్యలు! ఇప్పటికే సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తాలూ ఫిక్స్ చేసిన పరిస్థితి.ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం జూన్ 4న వెలువడబోయే ఫలితాలపైనే అందరిదృష్టీ ఉందనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 4న జరగబోయే కౌంటింగ్ కు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ సమయంలో ఆయా రాజకీయ పార్టీలు.. ప్రధానంగా వైసీపీ గెలుపుపై పూర్తి ధీమాను కనబరుస్తున్నాయి. ఇప్పటికే సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తాలూ ఫిక్స్ చేసిన పరిస్థితఇందులో భాగంగా... పోలింగ్ ముగిసిన తర్వాత మూడు నాలుగు రోజులకు సీఎం వైఎస్ జగన్ ఐప్యాక్ ఆఫీసుకు వెళ్లి ఎన్నికల ఫలితాలపై తనకున్న అంచనాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 2019లో వచ్చిన సీట్ల కంటే ఎక్కువగానే ఈసారి సాధిస్తామని తెలిపారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న జగన్.. ఈ మేరకు పార్టీలోని కీలక నాయకులతో ఇదే విషయాన్ని

మిగతా 3వ పేజీలో



# చల్లని కబురు

- కేరళ తీరాన్ని తాకిన రుతుపవనాలు..!!
- ఐదు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం
- తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనం

మరో నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఋతుపవనాలు కేరళ తీరాన్ని తాకే వాతావరణ శాఖ తెలిపింది. దీంతో మరో మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే రైతులు పొలాలను దున్ని వ్యవసాయానికి పదులు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎండల ధాటికి మగ్గేసిన మామిడిపండులా మగ్గిపోతున్న ప్రజలకు త్వరలో ఉపశమనం కలుగుతుందని ఆశిద్దాం..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

తెలుగు రాష్ట్రాలకు ఎప్పుడంటే..? ఈ ఎండలకు తోడు కరెంటు కోతలు కూడా ఎక్కువగా ఉండటంతో ప్రజలు మగ్గేసిన మామిడిపండులా ముగ్గిపోతున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల లోపు బయటకు వెళ్లాలంటే ఎన్నో సేఫ్టీ ప్రికాషన్స్ పాటిస్తూ వెళ్లాల్సిన పరిస్థితి. ఈ సమయంలో ఐఎండీ గుడ్ న్యూస్ తెలిపింది.అవును... ఎండలు మందిపోతున్న వేళ చల్లని కబురు చెప్పింది ఐఎండీ. ఇందులో భాగంగా రానున్న 24 గంటల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయని తెలిపింది. ఈ క్రమంలో... మే 30న రుతుపవనాలు కేరళను తాకనున్నాయని ఐఎండీ సీనియర్ సైంటిస్ట్ నరేశ్ కుమార్ తెలిపారు. అనంతరం నెమ్మదిగా నెమ్మదిగా ఉత్తరాది రాష్ట్రాలకి విస్తరిస్తాయన్నారు. ఇప్పటికే ఈశాన్య రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని తెలిపిన వాతావరణ శాఖ సీనియర్ సైంటిస్ట్ నరేశ్ కుమార్... దేశంలో వాతావరణ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... దేశంలో ప్రస్తుతం ఎండలు మండిపోవడానికి గల కారణాలను వివరించారు. ఈ ఏడాది దేశ రాజధాని

మిగతా 3వ పేజీలో



# మంచి కళాశాలను ఎంచుకోండిలా...!



**తెలంగాణలో ఎంసెట్ ఫలితాలు వెలువడ్డాయి. ఏపీలో పరీక్షలు ముగిశాయి, త్వరలో ఫలితాలు వెలువడతాయి. ప్రస్తుతం ఎంసెట్ వంటి ఇంజనీరింగ్ అర్హత పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులతో పాటు, ఇంటర్ ఉత్తీర్ణులైన లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యలో ఏ కాలేజీలో చేరాలి..ఏ కోర్సు ఎంపిక చేసుకోవాలి అనే విషయం సమస్యగా మారింది. అందువల్ల విద్యార్థులకు అవగాహన కలిగించేదుకు మంచి కళాశాలను ఎంపిక చేసుకోవటంలో సూచనలను అందిస్తున్నాం....**

ఉన్నత విద్యలో ఏ కళాశాలలో చేరాలి..ఏ కోర్సును ఎన్నుకోవాలనే విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.

**కాలేజీ ఎంపిక ఎలా....?**

విద్యార్థులు ఈ కింది అంశాల ఆధారంగా కళాశాలలను ఎన్నుకోవాలి.

- కళాశాల గత చరిత్ర, అక్రిడియేషన్
- కళాశాలలోని ఫ్యాకల్టీ అనుభవం
- లేబొరేటరీ, ఇతర మౌలిక సదుపాయాలు
- ప్లేస్‌మెంట్ అవకాశాలు

**అక్రిడియేషన్ :**

విద్యార్థులు తాము చేరదలచిన కళాశాలకు సంబంధిత ప్రభుత్వ సంస్థ గుర్తింపును ముందుగా పరిశీలించాలి. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్ కళాశాలలను ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేలా పర్యవేక్షిస్తూ వాటికి గుర్తింపునిచ్చే సంస్థే నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడియేషన్ (NBA).సెక్షన్ 10(యు), ఏఐసీటీఈ చట్టం,1987 కింద స్వయం ప్రతిపత్తి గల ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జాతీయ గుర్తింపు సంస్థ (ఎన్‌బిఏ)ను ఏర్పాటు చేసింది. సాధారణ డిగ్రీ కోర్సులకు యుజిసి గుర్తింపు ఉండాలి. ఇలా చేయబోయే కోర్సుకు సంబంధిత సంస్థ గుర్తింపును పరిశీలించాలి. దూర విద్యాకోర్సుల్లో చేరే విద్యార్థులు యుజిసితోపాటు దూరవిద్యా మండలి (డిఈసి) గుర్తింపు కూడా పరిశీలించాలి.

ప్రస్తుతం ఇంజనీరింగ్ కాలేజీలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువల్ల విద్యార్థులు కళాశాల గత చరిత్రను పరిశీలించాలి. ఎఐసిటిఇ గుర్తింపు, అక్రిడియేషన్ వివరాలను ముందుగా పరిశీలించాలి. ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరే విద్యార్థులు కళాశాలతోపాటు సంబంధిత కోర్సుకు కూడా అనుమతి ఉందో లేదో పరిశీలించాలి. ఎందుకంటే కొన్ని కళాశాలలు నూతనంగా ప్రారంభించిన కోర్సులకు అనుమతి లేకపోయే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో కొన్ని సంస్థలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రమాణాలకు అనుగుణంగా విద్యాసంస్థలకు గ్రేడులను ఇస్తున్నాయి. వీటిని కూడా కళాశాలను ఎంపిక చేసుకునేముందు పరిశీలించాలి.

**అధ్యాపకులు :**

ప్రస్తుతం ఎక్కువ కళాశాలలు నిపుణులైన అధ్యాపకుల కొరతను ఎదుర్కొంటున్నాయి. అందు వల్ల కళాశాలలో ఫాకల్టీ వివరాలు, వారి బోధనా అనుభవాన్ని పరిశీలించాలి. కొన్ని కళాశాలలు తమ బ్రోచర్లలో అనుభవజ్ఞులైన అధ్యాపకులను గెస్ట్ ఫ్యాకల్టీలుగా, విజిటింగ్ ఫ్యాకల్టీలుగా పేర్కొంటున్నాయి. అటువంటి వివరాలను నిశితంగా పరిశీలించండి. వారి సేవలు కళాశాలలో ఎంత సమయం అందుబాటులో ఉంటాయో పరిశీలించండి. అధ్యాపకుల బోధనా స్థాయి, వారిలో ఎంత మంది పిహెచ్‌డి తదితర ఉన్నత కోర్సులు చేశారు? మొదలైన విషయాలను పరిశీలించండి. వీలుంటే కళాశాల పూర్వ విద్యార్థుల ద్వారా సమాచారాన్ని సేకరించండి.

**కాలేజీ ఎంపికలో పరిశీలించాల్సిన అంశాలు....**

- కళాశాల గత చరిత్ర, అక్రిడియేషన్
- కళాశాలలోని ఫ్యాకల్టీ అనుభవం
- లేబొరేటరీ, ఇతర మౌలిక సదుపాయాలు
- ప్లేస్‌మెంట్ అవకాశాలు

**కోర్సుల ఎంపికలో పరిశీలించాల్సిన అంశాలు..**

- అకడమిక్‌గా విద్యార్థి స్థాయి
- కోర్సు పట్ల అభిరుచి
- అభ్యర్థి మేధా సామర్థ్యం
- ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలు
- కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థోమత

**మౌలిక సదుపాయాలు :**

కళాశాలలో గల లేబొరేటరీ, లైబ్రరీ, హాస్టల్ వసతి వంటి ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించాలి. కళాశాలలో అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు, ఇతర వసతుల ఆధారంగా జాతీయ స్థాయిలో కళాశాలలకు ర్యాంకింగ్స్‌ను ప్రకటిస్తున్నారు. ప్రమాణాలకు అనుగుణంగా నాక్ కూడా గ్రేడింగ్ ఇస్తోంది. టెక్నికల్ కోర్సుల్లో చేరే అభ్యర్థులు మౌలిక సదుపాయాలపై తప్పనిసరిగా దృష్టి సారించాలి.

**ప్లేస్‌మెంట్ :**

కళాశాలలో ప్లేస్‌మెంట్ వివరాలను తెలుసుకోవాలి. గతం లో కళాశాల సాధించిన ఫలితాలు, విద్యార్థుల




మార్కుల వివరాలను తెలుసుకోండి. వారికి లభించిన క్యాంపస్, ఆఫ్-క్యాంపస్ ప్లేస్‌మెంట్ల వివరాలను తెలుసుకోండి. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్న, గతంలో కల్పించిన కంపెనీల వివరాలు, వాటి స్థాయిని పరిశీలించండి. కొన్ని సంస్థలు 100% ప్లేస్‌మెంట్ అని తప్పుదోవ పట్టించే ప్రకటనలిస్తున్నాయి. తల్లిదండ్రులు ఈ సంస్తల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**అనుబంధ అకడమిక్ కార్యక్రమాలు :**

విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడే అనుబంధ అకడమిక్ ప్రోగ్రామ్‌లను కళాశాలలు ఎంత వరకు అందిస్తున్నాయో పరిశీలించాలి. ఎడ్యుకేషనల్ టూర్‌లు, జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సెమినార్‌ల నిర్వహణ, పేపర్ ప్రజంటేషన్లు, పరిశోధనా అవకాశాలు, పరిశ్రమలతో, నిపుణులతో విద్యార్థుల సాన్నిహిత్యానికి, వారి పరిజ్ఞాన పెంపుదలకు తీసుకునే చర్యలు, ఐఈఈఈ, ఐఈపిఈ, ఐఎస్‌టీఈ, సిఎస్‌ఐ వంటి ప్రొఫెషనల్ సంస్థలలో స్టూడెంట్ చాప్టర్ల ఏర్పాటు వంటి విషయాలను పరిశీలించాలి. ఇటీవలి కాలంలో అభ్యర్థుల సబ్జక్ట్ పరిజ్ఞానంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ స్కిల్స్, తదితర వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలకు ఉద్యోగాల ఇంటర్వ్యూ సమయంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికి అనుగుణంగా కళాశాలలు కూడా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను తమ కరికులమ్‌లో ఒక భాగంగా బోధిస్తున్నాయి. కళాశాలల ఎంపికలో ఇటువంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇవ్వండి.

**రవాణా సదుపాయాలు :**

కళాశాలకు, ఇంటికి మధ్య దూరాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రోజుకు రెండు లేదా మూడు గంటల సమయం కంటే ఎక్కువ ప్రయాణానికి కేటాయిస్తే ప్రిపరేషన్‌కు ఆటంకం ఏర్పడుతుంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు రద్దీ వల్ల విద్యార్థులలో మానసిక వత్తిడి ఏర్పడి ఆ ప్రభావం చదువు మీద పడుతుంది. మీ ఇంటి నుంచి సొంత రవాణా సదుపాయాలు కల్పిస్తున్న కళాశాలలకు ప్రాధాన్యత ఇవ్వండి.

**రాగింగ్ నివారణ చర్యలు :**

ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ కోర్సులలో విద్యార్థులు ఎదుర్కొనే మొదటి సమస్య ర్యాగింగ్. ప్రభుత్వం ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిగా రూపుమాపడం సాధ్యం కావడంలేదు. కళాశాలల యాజమాన్యాలు కూడా ర్యాగింగ్ నిరోధానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాయి. మీరు చేరబోయే కళాశాలలో ర్యాగింగ్ నివారణా చర్యలు తీసుకుంటు న్నారా? గతంలో పరిస్థితులెలా ఉన్నాయి. మొదలైన అంశాలు పరిశీలించండి.

**మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ :**

చివరగా మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ పరిశీలించండి. విద్యా రంగంలో మేనేజ్‌మెంట్‌కు ఉన్న అనుబంధం గత చరిత్రలను పరిశీలించండి.

**కోర్సులు ఎలా ఎంపిక చేసుకోవాలి?**

విద్యార్థులు కోర్సుల ఎంపికలో ఈ కింది అంశాల ఆధారంగా తమ అభిరుచి, ఆసక్తికి అనుగుణంగా ఎంపిక చేసుకోవాలి. ఉదాహరణకు ఇంజనీరింగ్ కోర్సుల్లో బ్రాంచ్‌లన్నీ కూడా ప్రత్యేక అవసరాల ఆధారంగా రూపొందించినవే. ప్రతి రంగంలోనూ ఆయా కోర్సులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. అయితే ఒక్కో వ్యక్తి ఒక్కో రంగంలో రాణిస్తాడు. అందువల్ల విద్యార్థి తన వ్యక్తిత్వాన్ని, అభిరుచిని అంచనా వేసుకొని బ్రాంచ్‌ను ఎంపిక చేసుకోవాలి. నేడు విస్తృత స్థాయిలో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో దేనిని ఎంపిక చేసుకోవాలి. ఏ కోర్సు భవిష్యత్తు ఎలా ఉంటుంది? అనే సందిగ్ధత విద్యార్థుల్లో ఉంది. విద్యార్థులు కోర్సు ఎంపికలో ఈ కింది అంశాలను పరిశీలించాలి.

- అకడమిక్‌గా విద్యార్థి స్థాయి
- కోర్సు పట్ల అభిరుచి
- అభ్యర్థి మేధా సామర్థ్యం
- ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలు
- కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థోమత

కోర్సుల ఎంపికలో విద్యార్థులు అకడమిక్‌గా తాము చదివిన కోర్సులకు సంబంధం ఉండేలా తమ అభిరుచి ఆధారంగా బ్రాంచిని ఎంపిక చేసుకోవాలి. బ్రాంచ్ ఎంపికలో తల్లిదండ్రులు, మిత్రుల సహాయం తీసుకోవచ్చు. కానీ కేవలం ఫలానా వ్యక్తి, ఫలానా కోర్సు చేయటం వల్ల విస్తృత అవకాశాలు ఉంటాయని మీ అభిరుచికి విరుద్ధంగా ఆ బ్రాంచ్‌ను ఎంపిక చేసుకోవద్దు.

కోర్సు ఎంపిక చేసుకోవడంలో అభ్యర్థి తన బలాబలాలను పరిశీలించాలి.అకడమిక్‌గా సంబంధిత కోర్సును పూర్తి చేయగల సామర్థ్యం ఉందో లేదో అంచనా వేసుకోవాలి. కోర్సుకనుగుణంగా కష్టపడేతత్వం ఎంత వరకు ఉంది అనే విషయాన్ని స్వీయ విశ్లేషణ చేసుకోవాలి.

కోర్సు/బ్రాంచ్ ఎంపికలో పరిగణించాల్సిన మరో ముఖ్య అంశం ఆ కోర్సుకు గల ప్రస్తుత, భవిష్యత్తు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. గతంలో సివిల్ ఇంజనీరింగ్‌కు అభ్యర్థులు చివరి ప్రాధాన్యం ఇచ్చేవారు. ఫలితంగా సివిల్ ఇంజనీర్ల కొరత ఏర్పడి తరువాత దానికి అధిక డిమాండ్ ఏర్పడింది. గతంలో ఐటి బూమ్ వల్ల అధిక ఉపాధి అవకాశాలు లభించడంతో తమ అభిరుచికి భిన్నంగా కంప్యూటర్ సైన్స్ తీసుకొని అనేక మంది సరైన అవకాశాలు పొందలేకపోయారు.అందువల్ల అభ్యర్థులు అందుబాటులో ఉన్న కోర్సులు, ఆ కోర్సు ఎలాంటి వ్యక్తిత్వం గల అభ్యర్థులకు సరిపోతుంది? దాని ద్వారా లభించే ఉద్యోగావకాశాలు తదితర వివరాలను తెలుసుకోవాలి.

గత సంవత్సర కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించండి. మీ ర్యాంకుకు ఏ కళాశాలలో ఏ కోర్సులో సీటు లభించిందో గమనించండి. దీని ఆధారంగా ప్రస్తుతం మీ ర్యాంక్‌కు ఏ కళాశాలలో సీటు వస్తుందో అంచనా వేయవచ్చు. చివరిగా మీ కోర్సుకు అయ్యే ఖర్చును ఆర్థికంగా మీ కుటుంబం భరించగలదా? లేదా? పరిశీలించండి. ఒకవేళ ఆర్థిక పరిస్థితి సహకరించకపోతే విద్యా రుణాల ద్వారా మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

**బ్రాంచి-కళాశాలల్లో దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి**

సాధారణంగా అభ్యర్థులు ఎదుర్కొనే సమస్యలలో బ్రాంచి, కళాశాలల్లో దేనికి ప్రాధాన్యం ఇవ్వాలనేది ముఖ్యమైంది. మంచి కళాశాలలో ఏ బ్రాంచిలో వచ్చినా చేరడం మంచిదా? లేక తనకు నచ్చిన బ్రాంచిలో పేరులేని కళాశాలలోనైనా చేరటం మంచిదా? అనేది అనేక మంది అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్య. దీనికి సమాధానం అభ్యర్థి సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. అభ్యర్థి ఏదేని ఒక బ్రాంచి పట్ల అధిక ఆసక్తి కలిగి ఉండి, కష్టపడే తత్వం కలిగి ఉంటే తనకు నచ్చిన బ్రాంచిలోనే ఏ కళాశాలలోనైనా చేరవచ్చు. అలాగాక అకడమిక్‌గా యావరేజ్ స్థాయి కలిగి ఉన్న అభ్యర్థులు పేరున్న కళాశాలలో చేరటం వల్ల లెక్చరర్లు, లైబ్రరీ వంటి ఇతర మౌలిక సదుపాయాల వల్ల సబ్జెక్టులో పట్టు సాధించి మంచి ఉద్యోగావకాశాలు పొందవచ్చు. ఇటీవల డ్యూయల్ డిగ్రీలు, మేజర్,మైనర్‌ల ప్రభావంతో ఇంజనీరింగ్‌లో బ్రాంచిల ప్రభావం కొంత మేర తగ్గింది. విద్యార్థులు తమకు ఆసక్తి గల బ్రాంచీలను ఎన్నుకునే అవకాశం ఏర్పడింది. కంప్యూటర్ సైన్స్ ఆసక్తి గల వారు మంచి కాలేజీలో మెకానికల్‌లో చేరి కంప్యూటర్ సైన్స్ మైనర్‌గా చదవవచ్చు.

**ఇంజనీరింగ్ ఇష్టంలేకపోతే........**

ఎంపిసి అభ్యర్థులు ఇంజనీరింగ్‌లో చేరడం ఇష్టం లేకపోతే డిగ్రీ కోర్సులో చేరి తరువాత ఎమ్‌బిఏ, ఎమ్‌సిఏ వంటి కోర్సులు చేయవచ్చు. లేదా హోటల్ మేనేజ్‌మెంట్, ఏవియేషన్ తదితర అనేక రంగాల్లో కోర్సులను అభ్యసించి విస్తృత అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. సైన్స్ గ్రాడ్యుయేట్లకు కంప్యూటర్ కోర్సులు చేయటం ద్వారా ఐటీ రంగంలో మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభిస్తున్నాయి.పిజి, పిహెచ్‌డి చేయడం ద్వారా అధ్యాపకులుగా స్థిర పడవచ్చు.

**డిగ్రీ కోర్సులు దండగేనా .... ?**

నేటికీ ఇంటర్ తర్వాత లక్షల మంది విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరుతున్నారు. డిగ్రీ కోర్సు వల్ల ఉపాధి అవకాశాలు లభించవని కొంతమంది భావిస్తున్నారు. అయితే నేడు బిఏ, బికాం, బిఎస్‌సిలలో సాంప్రదాయ సబ్జక్టులతోపాటు ఉపాధి అవకాశాలు అధికంగా గల అధునాతన కోర్సులను ప్రవేశపెట్టారు. ఉపాధి అవకాశాలు మెండుగా గల కోర్సులను ఎంచుకోవాలి. ఆసక్తి ఉంటే బికాం విద్యార్థులు సిఏ,ఐసిడబ్ల్యుఏ కోర్సులను ఎంచుకోవాలి.లేదా టాలీ వంటి పాకేజీలను అభ్యసించాలి. ఇటీవల పలు యూనివర్సిటీలు ఇంటర్ తర్వాత ఐదు సంవత్సరాల వ్యవధిగల ఇంటిగ్రేటెడ్ కోర్సులను ప్రవేశపెట్టాయి. విద్యార్థులు వీటిని కూడా పరిశీలించవచ్చు.

విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులో చేరడం మాత్రమే కాక సంబంధిత సబ్జక్ట్ పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో అవగాహనచేసుకోవాలి. సక్సెస్‌ఫుల్ కెరీర్‌కు సోపానాలైన నిర్ణయాకరణ సామర్థ్యం, సరైన ప్లానింగ్, నిబద్ధత, క్రమశిక్షణ, స్థిరత్వం మొదలైన లక్షణాలు అలవర్చుకోవాలి. అలాంటి వ్యక్తులకు తగిన ఉద్యోగాలు వాటంతటవే లభ్య మౌతా యనటంలో సందేహంలేదు.



- డా॥ వి.సతీష్

# ఓట్ల లెక్కింపు స్టేషనరీ యూనివర్సిటీకి తరలించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన స్టేషనరిని వెంటనే సిద్ధం చేసి, యూనివర్సిటీలోని లెక్కింపు కేంద్రానికి తరలించాలని తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురు వారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూన్ 4 న జరిగనున్న ఓట్ల లెక్కింపుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఓ %ఽ% కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగు తుందని, ఓట్ల లెక్కింపుకు



అవసరమైన స్టేషనరిని వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ రోజు ఉదయం 6గంటలకల్లా అభ్యర్థులు, ఏజంట్లు కౌంటింగ్ కేంద్రానికి రావాలని నోటీసు ద్వారా సమాచారం అందించాలన్నారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు సంబంధిం చిన సూచనలను ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవా లన్నారు. విధులు కేటాయించ బడిన అధికారులు, సిబ్బంది కౌంటింగ్ రోజు తప్పనిసరిగా నిర్దేశిత సమయానికి, తగిన గుర్తింపు కార్డ్ లతో హాజరు కావాలని, కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో తగిన టేబుల్స్,

**కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశం**

ఇంటర్నెట్ కనెక్షన్, కంప్యూటర్లు, ఆపరేటర్లు ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఈఈని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవిఎంలు తీసుకొచ్చేందుకు, అధికారులు, లెక్కింపు సిబ్బంది, అభ్యర్థులు, ఏజంట్లు లెక్కింపు కేంద్రంలోనికి వచ్చేందుకు వేరువేరుగా మార్గాల సూచికలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే బారికేడింగ్ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏఆర్‌ఓలు వెంకట లక్ష్మీ, సునీల్ కుమార్, భీమరాజు, ప్రదీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఈఈ సుందర్రామి రెడ్డి, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు, సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

పెదవడ్లపూడి శ్రీ భగవాన్ సత్య షిరిడి సాయిబాబా మందిరం గోశాలలో గురువారం మంగళగిరిలో జూన్ 1వ తేదీన హనుమ జయంతి సందర్భంగా బీజేపీ, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే శ్రీ హనుమాన్ శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ పాతూరి నాగభూషణం హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పాతూరి మాట్లాడుతూ బీజేపీ, విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే హను మాన్ శోభాయాత్రలో ప్రజలందరూ భాగస్వామి కావాలన్నారు. అయోధ్యలో



శ్రీరాముని పున ప్రతిష్ట అనంతరం దేశవ్యాప్తంగా ఆంజనేయ స్వామి వారికి బ్రహ్మాండమైన శోభాయాత్ర చేయాలని కంకణం కట్టుకున్నారన్నారు. గత ఏడాది మంగళగిరిలో శోభాయాత్ర బాగా చేశారని, ఈ ఏడాది కూడా విజయవంతంగా చేయాలని కరపత్రాలు ఆవిష్కరించడం అభినంద నీయమన్నారు. సమాజంలో మనిషి మానసిక ప్రశాంతత లేక ధైర్యాన్ని కోల్పోతున్న తరుణంలో ప్రసన్నాంజ నేయ స్వామి వారు అందరికీ ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. కురుక్షేత్రంలో అర్జుని జెండాపై కపిరాజుగా ఉన్న హనుమంతుడు ఎన్నికలలో మోడీని గెలిపించడానికి, భారతదేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడానికి మాకు అండగా ఉండాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ సాధు సంరక్షణ సంఘం అధ్యక్షులు శ్రీ కళ్యాణనంద స్వామీజీ, రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మ ప్రచారక్, టీడీపీ యి నాయకులు పాతూరి శ్రీనివాసరావు, యేళ్ల ప్రవీణ్, అన్నే శరత్, జిల్లా బీజేపీ ఓబీసీ కార్యదర్శి బుద్ధంటి రవికిరణ్, బీజేపీ నాయకులు కాకుమాను భోగేశ్వర రావు, జవ్వాది అమ్మాయి చౌదరి, వాసం శ్రీనివాసరావు, టంకశాల ఈశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ రోల్ మోడల్ గా ఉండాలి

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** ది విశాఖపట్నం కో ఆపరేటివ్ పరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ బ్యాంక్ డైరెక్టర్ జే వీ సత్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ సభ్యుల మహాసభ మంగళగిరి నగరంలోని నన్నపనేని కళ్యాణ మండపం నందు గురువారం జరిగింది. ఈ మహాసభకు ఇంచార్జ్ డైరెక్టర్ పీవీ రమణారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జే వీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మంగళగిరి బ్రాంచ్ 2023-24, ఆర్థిక సంవత్సరానికి మంగళగిరి బ్రాంచ్ లో 746, మంది సభ్యులు తో రూ 1.45 కోట్లలో షేర్ ధనం కలిగి ఉన్నది అని, డిపాజిట్లు రూ 7.22 కోట్లు ఉండగా, రుణాలు రూ 17.92 కోట్లుగా ఉన్నావని అన్నారు. ఈ బ్యాంక్ ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అని



నినాదంతో పనిచేస్తుందన్నారు. సభ్యులే యజమానులుగా గల బ్యాంక్ ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అని తెలిపారు. మన బ్యాంకు మధ్యతరగతి దిగువ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. మంచి మార్కులు సాధించిన సభ్యుల పిల్లలకు నగదు పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. సభ్యులకు మెడికల్ క్లైమ్ సదుపాయం కూడా అందజేస్తున్నామన్నారు. దేశంలోనే మన బ్యాంకు రోల్ మోడల్ గా ఉండాలంటే ప్రతి సభ్యుడు కనీసం మరొక సభ్యుడుని బ్యాంకుకు పరిచయం చేసి ఖాతాదారునిగా ఉండేలా చూడాలని ఆయన కోరారు. సాధారణ ప్రజలకు, చిన్న వ్యాపారులకు, స్వయం ఉపాధి, పొందుతున్న వారికి విద్యా, వైద్య సంస్థల అభివృద్ధికి, వివిధ రకాల రుణాలను అందిస్తూ మన బ్యాంక్

- ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధికి సహకరించండి
- బ్యాంక్ డైరెక్టర్ జే వీ సత్యనారాయణమూర్తి

తోడ్పడుతుంది. ముందుగా మంగళగిరి బ్రాంచ్ 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో ఇద్దరు సభ్యులు మరణించగా వారికి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇన్చార్జి డైరెక్టర్ సి హెచ్ కోటేశ్వరరావు, జోనల్ మేనేజర్ సి హెచ్ వి ఆర్ సుబ్రహ్మణ్యం, మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ ఫణి ప్రసాద్, కమిటీ సభ్యులు బత్తూరి మోహన్రావు, అలా వెంకటస్వామి, జ్యోతుల రవిబాబు, మారెళ్ళ సాంబశివరావు, నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యురాలు వెనిగళ్ళ నాగకుమారి, సభ్యులు పిల్లల మర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంత ధీమా..?

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ఘాటించారని అంటున్నారు. ఈ సమయంలో ఇవాళ మరోసారి ఏపీ ఎన్నికల ఫలితాలపై సీఎం వైఎస్ జగన్ తనదైన ధీమాతో స్పందించారు. గతంలో 2019లో గెలిచి ఇదే రోజున (మే 30) ప్రమాణస్వీకారం చేసిన జగన్.. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఓ ట్వీట్ చేశారు. అప్పట్లో ప్రమాణ స్వీకారం చేసిన ఫొటోను ఆ ట్వీట్ కు జతచేశారు. ఈసారి రాబోయే ఫలితాలపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం ఏం జరిగిందో అదే మరోసారి జరగబోతోందని జగన్ హింట్ ఇచ్చేశారు! "దేవుడి దయ, ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజున మన పార్టీ అధికారంలోకి వచ్చింది. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకేస్తుంది" అని జగన్ ట్వీట్ చేశారు. దీంతో.. జగన్ ధీమా పీక్స్ అని అంటున్నారు పరిశీలకులు. తన పాలనపై తనకున్న ధీమా వేరే లెవెల్ అని చెబుతున్నారు. ఏదోలాగా ఎన్నికల్లో గెలవాలి అని.. నైతికత అనే మాటను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా రాజకీయ పబ్బాలు గడుపుకునే నేతలు ఉన్నారని చెబుతున్న ఈ రోజుల్లో... తనవల్ల మంచి జరిగితేనే ఓటు వేయండి అంటూ పాజిటివ్ గా జనాల్లో వెళ్లిన జగన్... ఈ స్థాయిలో ధీమా ప్రదర్శించడంలో తప్పు లేదని చెబుతున్నారు. కాగా... జూన్ 9న విశాఖలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం ఉంటుందని వైసీపీ నేతలు ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో... ఆ రోజుతోపాటు ఆరోజుకు ఒకరోజు ముందు, తర్వాత కూడా హోటల్ రూమ్స్ చాలా వరకూ అడ్వాన్స్ బుక్కింగ్ అయిపోయాయని చెబుతున్నారు. మరోపక్క జగన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలోని మెనూ కూడా ఫిక్స్ అయ్యిందని అంటున్నారు. ఏది ఏమైనా.ఈ ధీమా మాత్రం పీక్స్ అనే చెప్పాలి.

# ఎగ్జిట్ సర్వేలు ఏమి చెప్పబోతున్నాయి?

(మొదటి పేజీ తరువాయి)

కూడా పంపించారు అని కూడా ప్రచారం సాగుతోంది. ఆ విధంగా కీలక పార్టీలకు ఎగ్జిట్ పోల్స్ లో ఏమి చెబుతారు సర్వేలు ఏ విధంగా వస్తాయన్నది ఈపాటికే తెలిసిపోయిన విషయం అని అంటున్నారు. అంటే జగన్ కి చంద్రబాబుకు జూన్ 1న వచ్చే ఎగ్జిట్ పోల్ సర్వేలలో మ్యాటర్ ఏమిటి అన్నది ఇదమిద్ధంగా తెలుసు అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఎగ్జిట్ పోల్స్ ని చూసి టెన్షన్ పడవద్దని ఒక పార్టీ తన పార్టీ క్యాడర్ కి దిశా నిర్దేశం చేసినట్లుగా ప్రచారం అయితే సాగుతోంది. ఆ పార్టీ నేతలు డీలా పడకుండా అతి ముఖ్య సందేశం ఈ విధంగా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక పోతే ఎగ్జిట్ పోల్స్ ఏమి చెబుతాయన్న దాని మీద కూడా రకరకాలైన అంచనాలు ప్రచారాలు ఉన్నాయి. ఏపీలో వార్ వన్ సైడ్ అయింది అన్నది ఎగ్జిట్ పోల్స్ లో చెప్పబోతున్నాయట. అందరూ అనుకుంటున్నట్లుగా బొటా బొటీ మెజారిటీ అంటే 90 సీట్లకు అటూ ఇటూగా రావడం జరగదని అంటున్నారు. గెలిచిన పార్టీ ఏదైనా 130కి తక్కువ లేకుండా రావచ్చు అని అంటున్నారు. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ లో అదే ఉంటుందని కూడా చెబుతున్నారు. ఇక ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీకి అలాగే టీడీపీ కూటమికి కూడా అనుకూలంగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు వచ్చాయని అంటున్నారు. అయితే ఎవరికి ఎక్కువ వచ్చాయి అన్నది ఇక్కడ పాయింట్. అంతే కాదు ఎగ్జిట్ పోల్స్ సర్వేలను చేసిన ఆయా సంస్థలకి ఉన్న క్రెడిబిలిటీ కూడా ఇక్కడ మరో పాయింట్. అలాగే వారికి ఉన్న సక్సెస్ ట్రాక్ రికార్డు ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న మీదట జనాలు ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నది జూన్ 1వ తేదీ సాయంత్రం ఆరు దాటిన తరువాత ఒక అంచనాకు అయితే రావచ్చు అని అంటున్నారు. అదే విధంగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు అన్నీ నిజం అవుతాయా అంటే ఎక్కువ శాతం అయినట్లుగా ఇటీవల జరిగిన కర్నాటక తెలంగాణా ఎన్నికలు నిరూపించాయి. కాబట్టి జూన్ 4 కంటే జూన్ 1 మీదనే అందరికీ ఆసక్తి పెరిగిపోతోంది. మరో నలభై ఎనిమిది గంటలలో ఎగ్జిట్ పోల్ సర్వేలు ఏపీలో పార్టీల జాతకాన్ని బట్టబయలు చేయవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఎగ్జిట్ పోల్ సర్వేలు ఎన్ని నిజం అవుతాయో. ఎగ్జాక్ట్ పోల్ రిజల్ట్స్‌ని ఎన్ని మ్యాచ్ చేస్తాయో చూడాల్సి ఉంది.

# చల్లని కబురు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైందని తెలిపిన ఆయన... ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు. పాకిస్థాన్ లోనూ 50 డిగ్రీల టెంపరేచ ర్ ఉండటంతో.. అటు నుంచి వీచే వేడిగాలుల ప్రభావంతో ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వివరించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలు, ప్రధానంగా తెలుగు రాష్ట్రాను ఈ రుతుపవనాలు ఎప్పుడు తాకనున్నాయనే విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... కేరళను తాకిన ఐదు రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకూ అవి విస్తరించనున్నాయని అన్నారు.

## ఏటుకూరులో హనుమాన్ జయంతి వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు 16వ డివిజన్ ఏటుకూరు గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభం అయినాయి. ఈ సందర్భంగా దేవస్థానంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, వీరాంజనేయ స్వామి వారికి 108 కలశాలతో పంచామృతాభిషేకాలను జరిపారు. రెండవ రోజు శుక్రవారం కర్రసాము, కోలాటం, వేద పండితులతోటి లక్ష నాగవల్లిదళార్చన, సాయి మణికంఠ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం, విచిత్ర వేషధారణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం సాయంత్రం భారీ అన్నదానం కార్యక్రమం జరుగుతాయని ఆలయం ప్రధాన అర్చకులు బి. నాగ సుధీర్ కుమార్ తెలియజేశారు. దీపక్ శర్మ గారి ఆధ్వర్యంలో వేదపండితులు కార్యక్రమం జరుగుతుందని.. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయం అర్చకులు ఈ సందర్భంగా కోరారు. లాలుపురం గ్రామం పాటిమీద శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ జయంతి వేడుకలకు ముస్తాబైనది. శనివారం సాయంత్రం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుటకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేపట్టారు. లాలుపురం వెల్లివెల్లి వారిపాలెం ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యా సంస్థల్లో ఎన్‌సీసీ విస్తరణకు సమగ్ర చర్యలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఎన్ సి సి గ్రూపుల విభజన ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. శ్యామల నగర్ లోని ఎన్సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ లో మధుసూదన్ రెడ్డి సందర్శించారు.ఎన్.సి.సి లేని జిల్లాలలో ఎన్.సి.సి ఏర్పాటుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 1600 కళాశాలల అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నాయని అన్ని సౌకర్యాలను పరిశీలించి త్వరలో అనుమతి ఇస్తామని అన్నారు.ప్రతి గ్రూపులో ఎన్.సి.సి అకాడమీ ఏర్పాటు చేయడమే కాకుండా కడప ఎన్సిసి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కనీస సౌకర్యాలు లేని కళాశాలల ఎన్సిసిలు అనుమతులు రద్దు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేటర్ సంజయ్ గుప్తా లు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే అడ్మిందే బాధ్యత : ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** సోషల్ మీడియా, వాట్సాప్ లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్టు చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి భాధ్యత వహించాలని జిల్లా యస్.పి. తుషార్ డూడి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు పంపిన యెడల గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాధ్యత. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు.

## భక్తిశ్రద్ధలతో భూవారాహి హెూమం

**గుంటూరు (సాంస్కృతిక) మేజర్ న్యూస్ :** స్థానిక ఏటుకూరు బైపాస్ రోడ్డు లోని శ్రీ సువర్చలా సమేత శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 22వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం భూ వారాహి, కార్త వీర్యార్జున హెూమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు రాజకుమార శర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్ కు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష పూజలు, అలంకరణ జరిగాయి భూ సంబంధిత సమస్యల కోసం భూ వారాహి హెూమం, రుణ సంబంధిత సమస్యల కోసంకార్తవీర్యార్జున హెూమం నిర్వహించి, అనంతరం వివిధ రకాల హెూమ ద్రవ్యాలతో పూర్ణాహుతి జరిగింది. హెూమ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

# ఓట్ల లెక్కింపుపై సమగ్ర అధ్యయనం చేయండి

- కౌంటింగ్ కేంద్రాల్లో పక్కాగా ఉండాలి
- రిటర్నింగ్ అధికారి రాజ్యలక్ష్మి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు విధి విధానాలను కౌంటింగ్ సిబ్బంది తో పాటు అధికారులు కూడా సమగ్రంగా అధ్యయనం చేయాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కే.రాజ్యలక్ష్మి ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూన్ 4 న జరిగనున్న ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారు లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ & ఆర్ఓ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, విధులు కేటాయించ బడిన అధికారులు ఓట్ల లెక్కింపుపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను



సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు. ఈ.వి.యం ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్ మరియు పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కిమ్పునకు 5 టేబుల్స్ కేటాయించామన్నారు. ఓట్ల లెక్కింపు మొత్తం 21 రౌండ్స్ లో పూర్తి చేయుట జరుగుతుందని తెలి పారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ లో వ్యాలిడ్, ఇన్ వ్యాలిడ్ ఓట్లను ఎలా వేరు చేయాలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన సూచనలను ఆర్ఓలు, ఏఆర్ఓలు తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ విధులు కేటాయించబడిన వారు తప్పనిసరిగా ఐడి కార్డ్ లు ధరించాలని, కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్ అనుమతి లేనందున సెల్ ఫోన్ డిపాజిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కౌంటింగ్ కేంద్రంలో తగిన టేబుల్స్, ఇంటర్నెట్ కనెక్షన్, కంప్యూటర్లు, ఆపరేటర్లు ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఈఈని ఆదేశించారు. కౌంటింగ్ విధులు కేటాయించబడిన అధికారులు మరియు సిబ్బంది నిర్దేశిత సమయానికి విధులకు హాజరుకావాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవిఎంలు తీసుకొచ్చేందుకు, అధికారులు, లెక్కింపు సిబ్బంది, అభ్యర్థులు, ఏజంట్లు లెక్కింపు కేంద్రంలోనికి వచ్చేందుకు వేరు వేరుగా మార్గాలు ఉండాలలని, అవసరమైతే బారీకేడింగ్ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కు అవసరమైన మెటీరియల్ ను చెక్ లిస్ట్ మేరకు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ సి.హెచ్ శ్రీనివాసరావు, ఈ.ఈలు కొండారెడ్డి, కోటేశ్వర రావు, డి.ఈ.ఈలు రఫిక్, సూపరిండెంట్లు వెంకటరామయ్య, పద్మ, ఎ.సి.పి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : ఎస్పీ





**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో పలు చోట్ల కార్డన్ సర్చ్ ఆపరేషన్, ఫ్లాగ్ మార్చ్ లను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు గురువారం నిర్వహించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ మరియు 30 పోలీసు చట్టం అమలులో ఉన్న కారణంగా ప్రజలు గుంపులు గుంపులుగా వుండరాదని పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు. గుంటూరు జిల్లాలో జూన్ నెల 4 తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో కాటన్ చర్చ్ కార్యక్రమాలలో సరైన పత్రాలు లేని బైకులు, ఆటోలు తదితర వాహనాలను జిల్లా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్, వాహనాల తనిఖీ, పరిసరాల ను పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల రోజు ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# మండల గ్రామాల్లో సభలు ర్యాలీలు నిర్వహించరాదు

**ఎస్ఐ బి.మహేంద్ర**





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మండల గ్రామాల్లో ఎటువంటి అసంఘటిత సంఘటనలు లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎస్ఐబి మహేంద్ర అన్నారు .ఎన్నికల ఓట్ల లెక్కింపుకు కొద్ది రోజులు వ్యవధి ఉండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల గ్రామాల్లో ముందస్తు సూచనలు హెచ్చరికలు జారీ. చేయడం జరిగిందని, దీనిలో భాగంగా మండల గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి పలు సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు . పార్టీలకు చెందిన ప్రజలు రాజకీయ నాయకులు ఎన్నికల కౌంటింగ్ నాడు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అల్లర్లకు పాల్పడవద్దని ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేంద్ర హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి ర్యాలీలు కు క్రాకర్స్ కు సమావేశాలకు అవకాశం లేదని మహేంద్ర హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా సెక్షన్ 144 సీఆర్పీసీ తో పాటు పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉంటుందని దీనిని అతిక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామని చేస్తామని ,దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి గొడవలకు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని ఎస్ఐ బి మహేంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్లో గురువారం ఆటో ప్రచార రథాన్ని ప్రారంభించారు .గ్రామాల్లో ఎటువంటి అసంఘటిత సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ ప్రచార రథం ద్వారా ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ రోజు తదుపరి క్రాకర్స్ ర్యాలీలు సమావేశాలు నిర్వహించకూడదన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉందని ఈ విషయాన్ని గమనించి ప్రజలందరూ సత్ప్ర ప్రవర్తనతో మెలగాలని ఎటువంటి ఘర్షణలకు గొడవలకు పాల్పడవద్దని సంఘటనలు జరిగినట్లు నిర్ధారణ అయితే జైలుకు పంపడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామాలైన చిలువూరు, పేరుగలపూడి ఈమని, గొడవర్రు కంఠంరాజు కొండూరు, వీర్లపాలెం తదితర గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు .కావున ప్రజలందరూ సత్ప్రవర్తన తో మెలగాలని ఎస్ఐ మహేంద్ర మండల గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ షేక్ సత్తార్ ,కానిస్టేబుల్స్ ప్రసాద్ కృష్ణ అశ్విన్, పాల్గొన్నారు.

## వేసవికాలం అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా పెన్షన్ దారులకు ఇబ్బందులు ఎదురవకుండా

# అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్



పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం పల్నాడు జిల్లాలో 2024 జూన్ 1వ తేదీన చెల్లించవలసిన పెన్షన్లు మొత్తం 280568 మందికి రూ :83.79కోట్లు కాగా డైరెక్ట్ బెనిఫిషియర్ ట్రాన్స్ఫర్ ద్వారా 205607మంది పెన్షన్ దారులకు రూ :61.68కోట్లు, అలాగే ఇంటివద్దకే పెన్షన్ ద్వారా 74899మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ :22.08కోట్ల పంపిణీ చేయటం జరుగుతుంది, అలాగే డిబిటి ద్వారా వారి బ్యాంకు ఖాతాలో జామచేయటం జరుగుతుంది, కావున పెన్షన్ లబ్ధిదారులు సచివాలయం వద్దకు రానవసరంలేదు. ఎండలు తీవ్రంగా ఉన్నందున బ్యాంకుల వద్దకు ఒకేసారి అందరు వెళ్లి బారులు తీరి నిల్చొని వడగాల్పులకు గురికావద్దు, ఉదయం లేదా సాయంత్రం సమయం లో వెళ్లి తీసుకోవలెనని ప్రాజెక్ట్ డైరెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ వారు తెలియచేసారు.ఇంటివద్దకే పెన్షన్ జారీ చేయవలసిన పెన్షన్ సొమ్మును ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపు విత్ డ్రా చేయవలెను, అలాగే జూన్ 1వ తేదీ నుండి జూన్ 5వ తేది సాయంత్రం లోపు పెన్షన్లు పూర్తి చేయవసినదిగా మరియు బ్యాంకులవద్ద బారులు తీరి పెన్షన్ కోసం వేచిఉండు లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు టెంట్, మంచినీళ్లు, ఏర్పాటు చేయవలసినదిగా ఎంపిడిఓ మున్సిపల్ కమీషనర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కళ్ళంలో డిప్లొమా విద్యార్థుల జాబ్ అచివర్స్ డే వేడుకలు



గుంటూరు రూరల్, మేజర్‌న్యూస్: గుంటూరు నగర శివారు చౌడవరం కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరం డిప్లొమా డిగ్రీ పూర్తి చేసుకున్న మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ విభాగాలలో అభ్యసించిన విద్యార్థులు ఉద్యోగ విజయోత్సవ సభ (జాబ్ అచివర్స్ డే) ను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సం దర్భంగా వివిధ కార్పొరేట్ కంపెనీలు అయిన సూర్య టెక్ సొల్యూ షన్స్, లాగిస్కిం సొల్యూషన్స్ వివిధ సంస్థలులో విద్యార్థులు ఉద్యోగాలు సాధించిన సందర్భంగా ఆచీవర్స్ డే ను జరుపుకున్నారని కళాశాల డైరెక్టర్ యం ఉమాశంకర రెడ్డి తెలిపారు. మొత్తం 48 మంది డిప్లొమా విద్యార్థులు వివిధ కార్పొరేట్ కంపెనీలు లో ఉద్యోగాలను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి ఎస్ బి రెడ్డి తెలిపారు. విజయోత్సవ సభలో కళాశాల ఉపాధి కల్పనా ధికారి పి ఎల్ మాధవరావు, డిప్లొమా విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రు లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం సజ్జలను ముందస్తు నిర్బంధంలో ఉంచాలి: జీవీ




వినుకొండ, మేజర్‌న్యూస్
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హోదాలో ఉండి కూడా బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోన్న సజ్జల రామకృష్ణారెడ్డిని ఎన్నికల సంఘం తక్షణం ముందస్తు నిర్బంధంలోకి తీసుకోవాలని వినుకొండ నియోజకవర్గం కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.రూల్స్ పాటించేవారు మాకు పోలింగ్ ఏజెంట్లుగానే వద్దంటూ నేరుగా అలజడులను ప్రేరేపిస్తు న్న అతడిని ఏమాత్రం ఉపేక్షించినా పోలింగ్ రోజు వైకాపా మూకలు చెలరేగి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఎన్నికల ప్రధాన అధికారిపై కూడా సజ్జల ఒత్తిడి తెస్తున్నట్లు,బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈమేరకు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారాయన.ప్రజల సొమ్మును జీతభత్యాలుగా తీసుకుంటూ వైకాపాకు కొమ్ముకాయడమే దుర్మార్గం అనుకుంటే ఇప్పుడు సజ్జల మరింత బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.అలానే వైకాపాకు కొమ్ముకాస్తున్న రిటర్నింగ్ అధికారులపై కూడా ఈసీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కౌంటింగ్ రోజు వైకాపా పెద్దఎత్తున హింసకు కుయుక్తులు పన్నిందన్న అనుమానాల నేపథ్యంలో వీళ్లలో ఎవర్ని ఉపేక్షించినా పెద్ద తప్పు చేసినట్లే అవుతుందన్నారు.మరీ ముఖ్యంగా సమస్యాత్మ క ప్రాంతాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ ఇప్పటికే ఫిర్యాదులు చేసిన ఆర్వోలను వెంటనే కౌంటింగ్ విధుల నుంచి పక్కన పెట్టాలని జీవీ కోరారు.

## శతకాలలో విశిష్టమైన నరసింహ శతకం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్
అన్ని శతకాలలో నరసింహ శతకానికి ఒక ప్రత్యేక విశిష్టత ఉన్నదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గురువారం శేషప్ప కవి విరచిత నరసింహ శతకంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుందరరామకృష్ణ ప్రవచిస్తూ సమాజంలో ఆనాటి నుండి ఈనాటి వరకు ఏకరువు పెట్టిన మొట్టమొదటి కవి శేషప్ప కవి అన్నారు. శత కంలోని పద్యములలో శ్రీ మహావిష్ణువును సంబోధించడంలో మృదుత్వం, కాఠిన్యం, బెదిరింపు, కోపము జూపి తన భక్తి స్వాతం త్ర్యం ప్రకటించుకున్నాడన్నారు. ఈ సందర్భంగా నరసింహ శతకం లోని పద్యాలను రాగయుక్తంగా గానం చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# ప్రజలు ఎన్నికల ఫలితాల అనంతరం సంయమనం పాటించాలి







పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్
పోలీసు సిబ్బంది లో మనోధైర్యాన్ని నింపుతూ, ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని కలిగిస్తూ సుమారు 350 మంది సాయుధ బలగాలతో నరసరావుపేట టౌన్‌లో ఏర్పాటు చేసిన మెగా ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్.అనంతరం వినుకొండ చేరుకుని బస్ స్టాండ్ సెంటర్లో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ అనం తరం ఫలితాల వెలువడిన తరువాత ప్రజలు సం యమనం పాటించాలని చెప్పారు, ప్రజలు కూడా అం దుకు సహకరిస్తామని ఎస్పీ గారికి తెలియ జేశారు.అదేవిధంగా వినుకొండ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో సమస్యాత్మక గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మంది ట్రబుల్ మంగర్స్ కి మరియు ఎన్నికల నేరాలలో ఉండి బెయిల్ పై బయటకొచ్చిన ముద్దాయిలకు శ్రీ ఎస్పీ గారు కౌన్సిలింగ్ ఇస్తూ జాగ్రత్తగా ఉండాలని లేనియెడల రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని వారి ఆస్తులను జప్తు చేయిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ..జిల్లాలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎక్కడ కూడా ముగ్గురు కంటే ఎక్కువ మంది గుమికూడా రాదని అలా గుమికూడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.విజయాంతరం ఎటువంటి ఉత్సవాలకు, ర్యాలీలకు, బాణాసంచా పేల్చుటకు, సభలు నిర్వహించడానికి వీలులేదని తెలియజేశారు. కౌంటింగ్ సంబంధించి కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని అందరిని పూర్తిస్థాయిలో తనిఖీ చేసి పంపుతామని తెలియజేశారు. జిల్లాలో రాష్ట్ర పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ లు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలియజేశారు. జిల్లాలో ఏ పెట్రోల్ బంకు లోను విడిగా పెట్రోలు, డీజల్ అమ్మరాదని వారికి ముందస్తుగా నోటీసు ఇవ్వడం జరిగిందని అలా కాక విడిగా పెట్రోల్ అమ్మితే వారిపై చట్ట పప్రకారం చర్యలు తీసుకొని అట్టి పెట్రోల్ బంకులు సీజ్ చేస్తామని తెలియజేశారు.జిల్లాలో ఎన్నికలకు సంబంధించి మొత్తం 161 కేసులు కట్టడం జరిగింది దీనిలో ఇప్పటివరకు 1320 మందిని అరెస్టు చేయడం జరిగింది మిగిలిన వారిని కూడా వీలైనంత త్వరగా అరెస్టు చేస్తాము దీనికి సంబంధించి ప్రత్యేక టీములను ఫామ్ చేసి ఉన్నాయని తెలియజేశారు.అదేవిధంగా ఇప్పటివరకు జిల్లాలో 382 రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగినది.అసాంఘిక శక్తులను గుర్తించుటకు జిల్లాలో ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నాము.అదేవిధంగా ఇప్పటివరకు 120 వాహనాలను సీజ్ చేసి 102%జరీుూ% కేసులు కట్టడం జరిగినది.ఎన్నికల సమయంలో ట్రబుల్ మంగర్స్ గా గుర్తించి బైండోవర్ చేయగా అందులో సుమారు 250 మంది బైండోవర్ నీ ఉల్లంఘించడం జరిగినది వీరిని మెజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేసి వీరి చేత ఆ బాండ్ అమౌంటును కట్టించడం లేదా వాళ్ళ ఆస్తులు జప్తు చేయడం జరుగుతుంది లేనిపక్షంలో వారంట్ తీసుకొని జైలుకు పంపడం జరుగుతుంది. నేరాలను అదే పనిగా చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా బహిష్కరణ కొరకు ప్రపోసల్స్ రెడీ చేస్తున్నాము.ప్రజలు ఎటువంటి నేరాలలో పాల్గొనరాదని, మీ భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, మీరు కేసుల్లో ఉంటే బెయిల్ కోసం మీ ఆస్తులు అమ్ముకోవాలి, మీరు ఇతర దేశాలకి చదువుల కోసం వెళ్లలేరు అని శ్రీ ఎస్పీ గారు తెలిపారు.ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, ప్రజలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించడం జరిగినది.శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా స్వేచ్ఛ జీవనానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, మీడియామిత్రులు సహకరించాలని పోలీసువారి ముందస్తు సూచనలు పాటించాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పీ గారితో పాటు నరసరావు పేట డిఎస్పీ సుధాకర్ రావు నరసరావు పేట,మరియు వినుకొండ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కామ్రేడ్ కుటుంబక వెంకటపతి 31 వ వర్ధంతి సభ

సత్తెనపల్లి,మేజర్ న్యూస్:

పీడిత ప్రజల ప్రియతమ నాయకులు,రైతు ఉద్యమ నేత,సత్తెనపల్లి సిపిఎం మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి 31వ వర్ధంతి సభ గురువారం సత్తెనపల్లి పాత బస్టాండ్ లోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఉద్యమాల బాట పట్టారని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం యోధులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారని అన్నారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మించాల్సిం దేనని 1954లో సత్తెనపల్లిలో 50 వేల మంది రైతులతో సభ జరిగిందని ఆ సభ జయప్రదం చేయడం కోసం వెంకటపతి చురుకైన పాత్ర వహించారని అన్నారు. వెంకటపతి ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహణలో జైలు జీవితం, అజ్ఞాత జీవితం అనుభవించారని అన్నారు. కామ్రేడ్ వెంకటపతి ఊటుకూరు గ్రామ సర్పంచ్ గాను, ఫిరంగిపురం సమితి ప్రెసిడెంట్ గాను,సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గాను పదవి బాధ్యతలు నిర్వహించి కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు



ఎలా పనిచేస్తారో చేసి చూపించారని అన్నారు.కామ్రేడ్ వెంక టపతి సాగర్ కాలువల మరమ్మత్తుల సమస్యలపై, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరల సమస్య లపై అనేక ఉద్యమా లను నడిపారని అన్నారు. ఉద్యమమే ఊపిరిగా సాగిన కామ్రేడ్ వెంకటపతి 1992 మే 30వ తేదీన 88 తాళ్లూరు మృతవీరుల స్మారక సభకు సన్నాహక ఏర్పాట్లు కోసం తిరుగుతూ అలసిపోయి తీవ్ర గుండెపోటుకు గురై మరణించారని అన్నారు. నాటినుండి ప్రతి సంవత్సరం మే 30వ తేదీన సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయిలో సత్తెనపల్లి లో కామ్రేడ్ పుత్తంబాక వెంకటపతి సంస్మరణ సభ జరుగుతుందని ఆయన తెలిపారు అందులో భాగంగానే బుధవారం సత్తెనపల్లి పాత బస్టాండ్ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వెంకటపతి సంస్కరణ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఆంజనేయ నాయకులు పాల్గొంటారని విజయ్ కుమార్ తెలిపారు. ఈ సభకు సత్తెనపల్లి నియోజకవర్గంలోని సిపిఎం నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## వ్యాపారస్తులు శనివారం సాయంత్రం నుండి షాపులు నిలిపివేయాలి: జిల్లా ఎస్పీ

పల్నాడు క్రైమ్, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లాలో జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జరిగిన అవాంఛనీయ సంఘటనలను దృష్ట్యా పల్నాడుజిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ చాంబర్ కమిటీ మరియు సభ్యులు గురువారం ఉదయం కలవడం జరిగింది. వారు చెప్పిన ప్రకారం ది. శనివారం సాయంకాలం ఐదు గంటల వరకు మాత్రమే వ్యాపార లావాదేవీలు కొనసాగించి 2,3,4,5(ఆది సోమ మంగళ బుధ) తేదీలు పూర్తిగా షాపులు మూయవలసినదిగా ఎస్పీ తెలియజేసియున్నారు. కావున జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారస్తులు కూడా పోలీసు వారికి సహకరించవలసినదిగా కోరారు. కావున వ్యాపారస్తులు కూడా పై విషయములను గ్రహించి సహకరించగలరని తెలియజేయుచున్నాము. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి:గాదంశెట్టి రామకృష్ణ కోశాధికారి:పచ్చిపులుసు జగన్నాధ రావు చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ,కార్యవర్గము, జిల్లా,ఏపీ.దాదాపుగా పై సమాచారం పల్నాడు జిల్లా మొత్తమునకు వర్తిస్తుందని భావించగలరు ఈ సమాచారాన్ని పల్నాడు జిల్లాలోని అన్ని గ్రామాలకు కూడా తెలియపరచగలరని అన్నారు.

## శుభోదయంన సందర్శన మునిసిపల్ కమిషనర్





నరసరావుపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని పురపాల సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి మార్నింగ్ విజిట్ లో భాగంగా 26వ వార్డు చెరువు కట్ట, శివాలయం బజారు మరియు 31 వ వార్డు బరంపేట పరిసర ప్రాంతాల నందు పర్యటన చేశారు ఈ సందర్భంగా ఆ వార్డుల నందు నిర్వహిస్తున్నటువంటి శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా శివాలయం వద్ద మేజర్ డ్రెయిన్ నందు కరెంటు స్తంభానికి సంబంధించిన సైడ్ దిమ్మ కాలువలో పడడం వల్ల ఆ డ్రైన్ నందు చెత్త మొత్తం పేరుకపోయి ఉండటాన్ని చూసిన వెంటనే సంబంధిత శానిటేషన్ మరియు అధికారులను పిలిపించి జెసిబి ద్వారా కాల్వలో అడ్డంగా ఉన్నటువంటి రాయిని తొలగించి నీరు పోయే విధంగా చర్యలు చేపట్టడం జరిగి నది. సదరు కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య మరియు వెంక టేశ్వర్లు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాము నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నరసరావుపేట పట్టణ పరిధిలో పోలీస్ కవాతు






పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా ఐ.జి ఆదేశాల మేరకు ఎస్పి మల్లికా గార్గే ఆధ్వర్యంలో స్థానిక కోట సెంటర్ నుండి పల్నాడు బస్టాండ్ వరకు పోలీస్ కవాతు నిర్వహించటం జరిగింది.ఇందులోభాగంగా ఎస్పి మల్లికా గార్గ్ మాట్లాడుతూ స్టేట్ పోలీసులు, పారా మిలిటరీ సెంట్రల్ పోలీసులు పల్నాడు జిల్లా లో బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది కౌంటింగ్ జరిగే వరకు ఎవరు దయచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని కోరారు,ఎవరయినా లా అండ్ ఆర్డర్ విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంది. కౌంటింగ్ రోజు ఎటువంటి సంబరాలు గాని, బాణసంచా గాని, అనుమతులు లేవు ఎవరైనా దీన్ని ఉల్లంఘిస్తే వారిని కఠినంగా శిక్షించబడును అని SP మల్లికా గార్గ్ స్పష్టం చేశారు.

## మంచినీటి సరఫరా నిలుపుదల మున్సిపల్ కమిషనర్

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణ మంచినీటి సరఫరా విభాగమునకు సంబంధించిన శాంతి నగర్ వాటర్ ఫిల్టరేషన్ ఫ్లాంట్ నుండి పట్టణముకు మంచినీరు సరఫరా చేయుట జరుగుచున్నది. సదరు శాంతి నగర్ వాటర్ ఫిల్టరేషన్ ఫ్లాంట్ నందు మరమ్మత్తులు చేపట్టుటకు గాను పట్టణములో ది.31-05-2024 అనగా శుక్రవారము ఉదయము మంచినీటి సరఫరా జరుగును. ది.01-06-2024 శనివారము వాటరు సప్లయి ఉండదని తెలియచేయుచున్నాము. తిరిగి ది.02-06-2024 అనగా ఆదివారము ఉదయం నుండి యదావిధిగా మంచినీరు సరఫరా చేయటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## క్షయ నివారణకుబీసీజీ టీకా డాక్టర్ బి రమేష్



నరసరావుపేట, మేజర్‌న్యూస్

డాక్టర్ టి రమేష్ పల్నాడు జిల్లాలో బీసీజీ టీకా పర్యవేక్షణ కొరకు పల్నాడు జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. నరసరావుపేట లోని రామిరెడ్డి అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఉన్న సచివాలయాలు మరియు బరంపేట లో ఉన్న సచివాలయాలు సందర్శించి టీకాలు వేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు చేశారు. అలాగే కార్యకర్తల దగ్గర నుండి ఎవరెవరికి టీకాలు వేయాలి ఎవరెవరికి టీకాలు వేయకూడదు అని ప్రశ్నల అడిగారు.. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్.కే మురళీకృష్ణ , జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజా రమేష్ మరియు సూపర్వైజర్ యస్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా వ్యాప్తంగా కౌంటింగ్ సమాచారం

పల్నాడు ప్రైమ్ మేజర్ న్యూస్

నరసరావుపేట నియోజకవర్గం లోని పోలింగ్ బూతుల సంఖ్య 245, కౌంటింగ్ రౌండ్లు 18.
చిలకలూరిపేట. నియోజవర్గంలోని మొత్తం పోలింగ్ బూతుల సంఖ్య 241- కౌంటింగ్ రౌండ్లు 18
పెదకూరపాడు నియోజకవర్గంలోని పోలింగ్ బూతుల సంఖ్య 266, కౌంటింగ్ గ్రౌండ్ల సంఖ్య 19
సత్తెనపల్లి . నియోజకవర్గంలోని మొత్తం పోలింగ్ బూతుల సంఖ్య 274 కౌంటింగ్ రౌండ్లు 20
వినుకొండ నియోజకవర్గంలోని పోలింగ్ బూతుల సంఖ్య 299, కౌంటింగ్ రౌండ్లు 22.
మాచర్ల నియోజకవర్గం లోని పోలింగ్ బూతుల సంఖ్య 299, కౌంటింగ్ రౌండ్లు 22
గురజాల నియోజకవర్గంలోని, పోలింగ్ బూతుల సంఖ్య 304, కౌంటింగ్ రౌండ్లు . 22

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయి: ఎస్పీ మల్లికాగర్గ్

వినుకొండ, మేజర్‌న్యూస్



ప్రజలు ఎన్నికల ఫలితాల అనంతరం సంయమనం పాటించాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ళ లను పర్యవేక్షిస్తూ ఎలక్షన్ గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ కవాతు నిర్వహించారు.బస్ స్టాండ్ సెంటర్లో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని వారిని ఉద్దేశించి ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఫలితాల వెలువడిన తరువాత ప్రజలు సంయమనం పాటించాలని చెప్పారు, ప్రజలు కూడా అందుకు సహకరిస్తామని ఎస్పీ తెలియజేశారు.అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో సమస్యాత్మక గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మంది ట్రబుల్ మంగర్స్ కి మరియు ఎన్నికల నేరాలలో ఉండి బెయిల్ పై బయటకొచ్చిన ముద్దాయిలకు ఎస్పీ కౌన్సిలింగ్ ఇస్తూ జాగ్రత్తగా ఉండాలని,లేనియెడల రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని వారి ఆస్తులను జప్తు చేయిస్తామని హెచ్చరించారు.జిల్లాలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎక్కడ కూడా ముగ్గురు కంటే ఎక్కువ మంది గుమికూడా రాదని అలా గుమికూడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.విజయాంతరం ఎటువంటి ఉత్సవాలకు, ర్యాలీలకు,బాణాసంచా పేల్చుటకు,సభలు నిర్వహించడానికి వీలులేదని తెలియజేశారు.

# DSC/TET తెలుగు సాహిత్యం నమూనా ప్రశ్నలు

## ఎంకి-నాయుడు బావల ప్రేమను చిత్రించిన కవి..?

1. అద్దంకి గంగాధర కవి రచన
- తపతీ సంవరణోపాఖ్యానం
(దీనిని ఇబ్రహీం కుతుబ్షాకు అంకింతం ఇచ్చాడు)
2. సారంగు తమ్మయ రచన
- విప్రనారాయణ చరిత్ర
3. పొన్నగంటి తెలగన (16వ శ॥) రచన
- యయాతి చరిత్ర
(దీనిని అమీనుఖాన్‌కు అంకితం ఇచ్చాడు)
4. తెలుగులో తొలి అచ్చతెలుగు కావ్యం
- యయాతి చరిత్ర
5. కూచిమంచి తిమ్మకవి రచన
- రసికజన మనోభిరామం
6. పైడిపాటి లక్షణ కవి రచన
- కవిజన రంజనం
7. కనుపర్తి అబ్బయామాత్యుడు రచన
- కవి రాజమనోరంజనం
8. కంకంటి పాపరాజు రచన
- ఉత్తర రామాయణం
9. భారత, భాగవత, రామాయణాలను వ్రాసినవారు
- శ్రీ పాద కృష్ణ మూర్తి శాస్త్రి
10. రామాయణ, బ్రహ్మాండ పురాణాలు వ్రాసిన వారు
- జనమంచి శేషాద్రి శర్మ
11. వడ్డాది సుబ్బరాయుడు రచన
- భక్త చింతామణి
12. దాసు శ్రీరామకవి రచన
- దేవి భాగవతం
13. తిరుపతి వేంకటకవుల రచన
- పాండవోద్యోగ విజయం
14. ప్రాచీన కథకు భరత వాక్యం, నవీన కవితకు నాందీ వాక్యం అన్న సూక్తి ఏ కవులకు సంబంధించినది
- తిరుపతి వేంకటకవులు
15. కందుకూరి వీరేశలింగం రచన
- రసికజనమనోరంజనం
16. వీరేశలింగం యుగ కాలం
- క్రీ॥శ॥ 1848–1910 భావకవితావిర్భావం వరకు భావ కవిత్వం
17. భావ కవితాయుగ కాలం (కాల్పనిక కవిత్వం)
- 1910 – 1940
18. భావ కవిత్వం ఎన్ని మార్గాలుగా సాగింది
- రెండు 1.ఆత్మాశ్రయం 2.వస్త్వాశ్రయం
19. భావకవుల కవత్వంలో కన్పించే ముఖ్య లక్షణం ఏమిటి
- ఆత్మాశ్రయరీతి
20. భావకవుల మరో లక్షణం
- స్వేచ్ఛాప్రియత్వం
21. భావకవుల కవితావస్తువులో ముఖ్యమైనది
- ప్రణయం
22. సుకుమారమైన పదాలను లలితమైన పదబంధాలను ప్రయోగించిన కవులు - భావకవులు
23. పాశ్చాత్య దేశాల్లో(1797 సం॥లో ఇగ్లాండ్‌లో) ప్రారంభమైన సంప్రదాయ విరుద్ధమైన కవిత్వము ఏమిటి - రొమాంటి సిజమ్
24. తెలుగులో సంప్రదాయ విరుద్ధమైన కవిత్వం రాసిన రాయప్రోలు సుబ్బారావు రచన ఏది
- లలిత (1909 లో మొదటి రచన)
25. రాయప్రోలు సుబ్బారావు అమలిన శృంగారాన్ని చిత్రిస్తూ రాసిన గ్రంథం
- తృణ కంకణం
26. వరకట్న సమస్యను గురించి వారపత్రికలో ఒక వార్త చదివి స్పందించి రాసిన రచన
- స్నేహలత రేఖ
27. గోఖలే, రవీంద్రుడు, గిడుగు రాంమూర్తి మొదలైన వారిపై స్మృతి గీతాలు రాసిన కవి
- రాయప్రోలు సుబ్బారావు
28. భావకవితాయుగానికి ఆద్యుడు ఎవరు
- రాయప్రోలు
29. ఆధునిక సాహిత్యంలో యుగ వైతాళికులు ఎవరు
- కందుకూరి, గిడుగురాంమూర్తి, గురజాడ
30. భావకవిత్వం అని పేరు పెట్టినవారు
- గాడిచర్ల హరి సర్వోత్తమరావు

భావకవిత్వాన్ని గీతకవిత్వం అన్నది
- దువ్వూరి రామిరెడ్డి

భావకవిత్వాన్ని కాల్పనిక కవిత్వం అన్నది
- దేవులపల్లి కృష్ణశాస్త్రి

భావకవిత్వాన్ని అభినవకవిత అన్నది
- రాయప్రోలు సుబ్బారావు

భావకవిత్వాన్ని నవ్య కవిత అన్నది
- నోరి నరసింహశాస్త్రి



31. అడవి బాపిరాజు ఊహా ప్రేయసి పేరు
- శశిరేఖ
32. దేవులపల్లి కృష్ణ శాస్త్రి ఊహాప్రేయసి ఎవరు
- ఊర్వశి
33. నాయని సుబ్బారావు ఊహాప్రేయసి ఎవరు
- వత్సల
34. నాయని సుబ్బారావు రచన ఏది
- సౌభద్రుని ప్రణయయాత్ర
35. తుమ్మల దేశభక్తిని ప్రకటించే కావ్యాలు
- తెనుగులెంక, పరిగపంట, ధర్మజ్యోతి, ఆత్మగౌరవం, రాష్ట్రగానం
36. స్వయంగా స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న జాతీయ కవి
- తుమ్మల సీతారాంమూర్తి
37. రాయప్రోలు వారి దేశభక్తి కావ్యాలు
- జన్మభూమి, ప్రబోధము
38. తనను తాను గడ్డి పువ్వుగా భావించుకొని గడ్డిపువ్వుని రేకురెప్పల కలలు కంటో, కలవరిస్తో, కలత నిద్దురలోనె యెప్పుడు కళ్ళు మూస్తాను అన్న కవి ఎవరు
- మల్లవరపు విశ్వేశ్వరరావు
39. ఎంకి– నాయుడు బావల ప్రేమను చిత్రించిన కవి
- నండూరి సుబ్బారావు
40. దేవుని మీద భక్తి ఆరాధనలతో కవిత్వం రాసిన భావ కవులు - వేంకట పార్వతీశ్వర కవులు
41. వెంకటాపార్వతీశ్వర కవుల రచన
- ఏకాంతసేవ ఖండ కావ్యం
42. అన్వేషణ గేయాలు ఎవరి
- దేవులపల్లి కృష్ణ శాస్త్రి
43. తీయని మల్లెపూదేనె సోనలపైని
తూగాడు తలిరాకు దోనెవోలె
తొలిప్రొద్దు తెమ్మెర త్రోవలో బయనమై
పరువెత్తు కోయిలా పాటవోల అన్న కవి
- దేవులపల్లి
44. అపూర్వమైన పదలాలిత్యం, భావాలసొగసు కవితా గుణాలు గల కవి
- దేవులపల్లి
45. బంధుజన మరణ దుఃఖంతో స్వానుభూతిని ప్రకటిస్తూ భావకవులు రాసిన కావ్యాలను ఏమంటారు
- స్మృతి కావ్యాలు
46. స్మృతి కావ్యాలను ఇంగ్లీషులో ఏమంటారు
- ఎలిజీ
47. వడ్డాది సుబ్బారాయకవి స్మృతి కావ్యాలు
- సతీస్మృతి, సుతస్మృతి, ఆదినారాయణమూర్తి ప్రేయసిస్మృతి
48. వావిలాల వాసుదేవ శాస్త్రి స్మృతి కావ్యం
- పిత్రారాధనం
49. విశ్వనాథ సత్యనారయణ రాసిన స్మృతి కావ్యం
- వరలక్ష్మి త్రిశతి
50. నాయని సుబ్బారావు స్మృతి గీతాలు
- మాతృ గీతాలు, విషాదమోహనం
51. పింగళి – కాంటూరి రచన
- సౌందర నందం (బౌద్ధేతి వృత్తంలో కూడినది)
52. జంధ్యాల పాపయ్య శాస్త్రి రచించిన కరుణ శ్రీ గ్రంథం దేనిని వర్ణిస్తుంది
-బుద్ధుని జీవితాన్ని
53. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ఎప్పుడు ఏర్పాటయింది
- 1935
54. ఆంధ్రదేశంలో ఆంధ్రఅభ్యుదయ రచయితల మహా సభ ఎప్పుడు జరిగింది
-1943
55. అఖిల భారత అభ్యుదయ రచయితల సభ ఎప్పుడు జరిగింది
- 1936
56. శ్రీశ్రీ ఆరంభంలో ఏ కవిత్వం రాశారు
- భావ కవిత్వం
57. శ్రీశ్రీ ఏ సంవత్సరం నుండి అభ్యుదయ కవిత్వం రాయటం జరిగింది
-1937నుంచే
58. నేడే–ఈనాడే–ఈనాడే–జగమంతా బలివితర్ది నరజాతికి పరివర్తన నవజీవన శుభ సమయం అభ్యుదయం..... అని అభ్యుదయపదాన్ని మొదటిగా వాడిన వాడు - శ్రీశ్రీ
59. అభ్యుదయ పదానికి అర్థము
-ప్రగతి,పురోగమనం
60. అభ్యుదయ యుగానికి యుగకర్త ఎవరు
- శ్రీశ్రీ
61. కదిలేది కదిలించేది, మారేది మార్పించేది, పాడేది పాడించేది, మునుముందుకు సాగించేది, పెను నిద్దుర వదిలించేది.... శ్రీశ్రీ ఏ గేయంలోనిది
- కవితా ఓ కవితా
62. వచన కవితకు ఆద్యుడుగా చెప్పదగిన వాడు ఎవరు
- శిష్టా ఉమామహేశ్వరరావు
63. శిష్టా ఉమామహేశ్వరరావు రచనలు
- నవమిచిలుక, విష్ణుధనువు
64. పఠాభి రచనలు ఏవి
-ఫిడేలు రాగాల డజన్, కయిత నా దయిత
65. నా ఈ వచన పద్యాలనే దుడ్డు కర్రల్తో పద్యాల నడుమున్ విరుగదంతాను చిన్నయసూరి బాల వ్యాకరణాన్ని చాలా దండిస్తాను అన్నవారు
- పఠాభి
66. లోకంలో – కుక్క, గాడిద, కుళ్ళు కాలువ, ఫ్యాక్టరీ కూత, మరఫిరంగీ బీదవాడు – అన్నీ కవితీ వస్తువులే అని చాటినవాడు
- శ్రీరంగం నారాయణ బాబు
67. శ్రీ రంగం నారాయణబాబు కవితా సంపుటి
- రుధిరజ్యోతి
68. పురిపండ అప్పలస్వామి రచన
- పులిపంజా 40గేయాల సంపుటి
69. నా తెలంగాణా కోటి రతనాల వీణ అన్నది
- ధాశరథి
70. చిలకమర్తి రచించిన కాశ్మీర్ సంబంధిత కథ
- కర్పూర మంజరి కథ
71. ముద్దుకృష్ణ నడిపిన పత్రిక ఏది - జ్వాల
72. జైల్లో సముద్రం కవితా రచయిత
- నగ్నముని
73. పాండవోద్యోగ నాటకంలో వర్ణింపడిన ఋతువు
- శరదృతువు
74. బుచ్చిబాబు చివరకుమిగిలేది నవలలో అందరిలాగా శరీరవాంఛనే ప్రేమనుకొని నన్ను నేను దగా చేసుకోలేను అన్న పాత్ర ఏది - దయానిధి
75. గద్యం పాదరహితంగా ఉండాలని చెప్పిన లక్షణకారుడు
- అనంతామాత్యుడు
76. తెలుగులో ఆధునిక సాహిత్య విమర్శ పద్ధతిని ప్రారంభించిన వారు - కట్టమంచి
77. అడవి బాపిరాజు ఏ నవలలో బౌద్ధమత ప్రభావం కనిపిస్తుంది - అడవి శాంత శ్రీ
78. మధ్యమ కావ్యము అని దేనికి నామాంతరమని చెప్పవచ్చును
- గణీభూతవ్యంగ్య కావ్యం
79. ఆంధ్రుల చరిత్రను గురించి ప్రచురితమైన తొలి నవల - శాపం
80. తెలుగులో తొలి అచ్చ తెనుగు రామాయణ కర్త ఎవరు - కూచిమంచి తిమ్మన

# సజ్జల చేసిన వ్యాఖ్యలపై ఈసి చర్యలు తీసుకోవాలి: కొమ్మాలపాటి



నరసరావుపేట మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుగా ఉండి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం కాకుండా, తమ కార్యకర్తలను కౌంటింగ్ కేంద్రాల్లో అలజడులు సృష్టించాలని మాట్లాడిన సజ్జలపై ఈసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో అలజడులు సృష్టించాలనే పథకంలో భాగంగానే తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని తమ కార్యకర్తలకు రూల్స్ పాటించేవాళ్లు కౌంటింగ్ కి వెళ్లాల్సిన అవసరం లేదని, రూల్స్ బ్రేక్ చేసైన ప్రత్యర్థులను ఎదుర్కోవాలని సూచించడం అంటే రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయాలన్న ఆలోచనలో భాగమైన అన్నారు. ప్రభుత్వ సలహాదారుడైయుండి ఇటువంటి వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎన్నికల కమిషనర్ ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని, తక్షణమే అతని పై చట్టపరమైన చర్యలు తీసుకొని, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి రాజ్యాంగ విలువలను కాపాడాలన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డికి సిగ్గు శరం ఉంటే తక్షణం ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేయాలన్నారు.

# ఐదేళ్ల వైసిపి అరాచక ప్రభుత్వానికి జూన్ 4తో తెరపడుతుంది:యరపతినేని



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు కూటమి కార్యకర్తలను ఉద్దేశించి కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుంది కాబట్టి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు, అభిమానులు గానీ శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకి, పోలీస్ డిపార్ట్మెంట్‌కి సహకరించండి. ఈ 5 సంవత్సరాల వైసిపి అరాచక ప్రభుత్వానికి జూన్4తో తెరపడుతుంది. అరాచకానికి అడ్డుకట్ట వేసి, అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ముందుంటున్నది తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన అందరి ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తామన్నారు. ప్రతి ఒక్క తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తల త్యాగాన్ని, కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ న్యాయం చేస్తామన్నారు. వైసిపి వాళ్లు రెచ్చ గొట్టినా మీరు మాత్రం శాంతియుతంగా సమన్వయం పాటించి ఎటువంటి అల్లరులకు దిగరాదు. వచ్చే మన ప్రభుత్వంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని చట్టపరంగా కూడా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా పెన్షన్ దారులకు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్



నరసరావుపేట మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం పల్నాడు జిల్లాలో 2024 జూన్ 1వ తేదీన చెల్లించవలసిన పెన్షన్లు మొత్తం 280568 మందికి రూ.83.79కోట్లు కాగా డైరెక్ట్ బెనిఫిషియర్ ట్రాన్సఫర్ ద్వారా 205607మంది పెన్షన్ దారులకు రూ :61.68 కోట్లు, అలాగే ఇంటివద్దకే పెన్షన్ ద్వారా 74899మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ :22.08కోట్ల పంపిణీ చేయటం జరుగుతుంది, అలాగే డిబిటి ద్వారా వారి బ్యాంకు ఖాతాలో జామచేయటం జరుగుతుంది, కావున పెన్షన్ లబ్ధిదారులు సచివాలయం వద్దకు రానవసరం లేదు. ఎండలు తీవ్రంగా ఉన్నందున బ్యాంకుల వద్దకు ఒకేసారి అందరు వెళ్లి బారులు తీరి నిల్చొని వడగాల్పులకు గురికావద్దు, ఉదయం లేదా సాయంత్రం సమయం లో వెళ్లి తీసుకోవలెనని ప్రాజెక్ట్ డైరెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ వారు తెలియచేసారు. ఇంటివద్దకే పెన్షన్ జారీ చేయవలసిన పెన్షన్ సొమ్మును ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపు విత్ డ్రా చేయవలెను.

అలాగే జూన్ 1వ తేదీ నుండి జూన్ 5వ తేది సాయంత్రం లోపు పెన్షన్లు పూర్తి చేయవసినదిగా మరియు బ్యాంకులవద్ద బారులు తీరి పెన్షన్ కోసం వేచిఉండు లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు టెంట్, మంచినీళ్లు, ఏర్పాటు చేయవలసినదిగా ఎంపిడిఓ మున్సిపల్ కమీషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అగ్రిగోల్డ్ స్థలాలను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలి:ఉలవపూడి రాము




వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలో అగ్రిగోల్డ్ సంస్థ ఫార్చునర్ విష్ణు అనే పేరు మీద చాలా యేండ్ల క్రితం వెంచర్లు వేసి అమ్మిన పొలాలట్లకు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవపూడి రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

గతంలో అగ్రిగోల్డ్ సంస్థప్లాట్లను అమ్మగా చాలామంది ఈ సంస్థను నమ్మి ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందని,కొంతమంది వెంటనే డబ్బు చెల్లించి రిజిస్టర్లు చేయించుకోగా ఎక్కువ శాతం మంది పూర్తి గా డబ్బులు కట్టి రిజిస్టర్ చేయించుకొని వారు 80% 70% డబ్బులు కట్టి మిగతా డబ్బులు కడతాము రిజిస్టర్ చేయమని కస్టమర్లు అడిగినప్పటికీ సమస్త వారు ఇదిగో అని కాలయాపన చేయడం జరిగిందది. పూర్తిగా డబ్బులు కట్టిన వారికి కట్టాల్సిన వారికి మిగతా డబ్బులు కట్టించుకొని వెంటనే వారి వారి ప్లాట్లను వారికి రిజిస్టర్ చేసి అప్పగించవలసిందిగా ఆయన కోరారు.వినుకొండ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో అగ్రిగోల్డ్ సంస్థ వారు ఫార్చునర్ విష్ణు అనే వెంచర్లు వేసి గ్రాండ్ గా సినిమా తారలను పిలిపించిపెన్ చేసి ఇక్కడ ప్లాట్లు కొంటె మంచి రేట్లు వస్తాయని మీకు మీ పిల్లల భవిష్యత్ బాగా ఉపయోగపడుతుందని నమ్మాఫలకగా చాలామంది నమ్మి ఆ వెంచర్లో ప్లాట్లను కొనుగోలు చేయడం జరిగింది.వారి వారి స్తోమతను బట్టి వెంటనే రిజిస్టర్ చేయించుకున్న వారు ఉన్నారు.80,70శాతం పూర్తి పైకం కట్టి కూడా రిజిస్టర్ చేయించుకొని వారు ఉన్నారు.రిజిస్టర్ చేయమని సమస్త వారిని ఎన్నిసార్లు అడిగినా దాటవేస్తూ వచ్చారు. అనుకోకుండా సమస్త సమస్యలలో పడిన విషయం అందరికీ తెలిసిందే అయితే ఇప్పుడు వినుకొండ ఫార్చునర్ విష్ణులో ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని మంచి రేట్లు వచ్చాయని బాధితులకు తెలిసి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలనుకొచ్చి మా దగ్గర అగ్రిమెంట్లు ఉన్నాయని మేము కట్టాల్సింది ఏమైనా ఉంటే బ్యాంకు వడ్డీ వేసి మా వద్ద కట్టించుకుని మా ప్లాట్లను మాకు రిజిస్టర్ చేయించవలసిందిగా ప్రభుత్వానికి మా బిడ్డల గోడును విన్నవించవలసిందిగా వారు కోరుతున్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయటం ఏమనగా వారి వద్ద ఉన్న అగ్రిమెంట్లను పరిశీలించి వారికి వెంటనే న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని బాధితుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని,లేని ఎడల బాధితులు వారు కొనుగోలు చేసిన వారి ప్లాట్లలో వారే ఇల్లు నిర్మించుకుంటారని భారత కమ్యూనిస్టు పార్టీ వారికి పూర్తిగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో పిన్నెబోయిన వెంకటేశ్వర్లు కొప్పరపుమల్లికార్జునరావు పాల్గొన్నారు.

# చెరువు అక్రమ తవ్వకాలు

-నిద్రా వ్యవస్థలో రెవెన్యూ అధికారులు

-రెవెన్యూ అండదండలతో దర్జాగా అక్రమ వ్యాపారం



నూజెండ్ల మేజర్‌న్యూస్: మండలంలోని రెవెన్యూ అధికారులు నిద్రా వ్యవస్థలో ఉన్నారు. అంటే అది నిజమే అని చెప్పాలి. ఎందుకంటే చెరువులో అక్రమంగా గ్రావెల్ జెసిబిలతో తవ్విన పట్టించుకోరు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ఏది జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే మరి రెవెన్యూ అధికారులు నిద్రావ్యవస్థలో ఉన్నారనే చెప్పాలి. మండలంలోని అయినవోలు రెవెన్యూ పరిధిలో పాత చెరువుకొమ్ముపాలెం, కొత్త చెరువుకొమ్ముపాలెం గ్రామంలో చెరువులో అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసిన సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణం. ఈ గ్రావెల్ తవ్వి జెసిబి యజమానులు ఒక ట్రాక్టర్ 500 రూపాయలకు అమ్ముకొని వ్యాపారం చేస్తున్నారు. అయితే చెరువులో గ్రావెల్ తవ్వాలంటే ప్రభుత్వం నిబంధనలు పాటించాలని అనుమతులు ఉండాలి మరి. అలాంటివి జరిగాయంటే అది లేదు అనే చెప్పాలి. ఈ విధంగా ప్రభుత్వం ఆదాయానికి రెవెన్యూ అధికారులు గండి కొడుతున్నారని చెప్పాలి. ఇన్ని జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలు రకాలుగా ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు గ్రామాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించిన వినుకొండ వాసి





వినుకొండ మేజర్ న్యూస్: జాతీయస్థాయి సూపర్ స్పెషాలిటి ప్రవేశ పరీక్షలో పల్మనరి & క్రిటికల్ కేర్ విభాగంలో వినుకొండ వాసి గుండా జయ హరీష్ ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించారు.గతంలో ఆల్ ఇండియా 28వ రాంక్ సాధించి, జిప్ మర్ మెడికల్ కాలేజి నందు ఎండి జనరల్ మెడిసిన్ చదివి,అందులో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.సూపర్ స్పెషాలిటీ ఆల్ ఎంఎస్ ఢిల్లీ లేదా చండీఘర్ నందు వైద్యునిగా స్థిరపడేందుకు ఆసక్తిని కనపరుస్తున్నాడని ఏపీఎస్ఆర్టీసీలో పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న తల్లిదండ్రులు గుండా నరసింహారావు, వరలక్ష్మి తెలియజేశారు.